క్లుప్తంగా

జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ



ప్రతిభ చాటిన సోమశేఖర్‌గౌడ్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ శశికళ

నంద్యాల(న్యూటౌన్): జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో నంద్యాల పీఎస్సీ, కేవీఎస్సీ కళాశాలకు చెందిన విద్యార్థి సోమశేఖర్‌గౌడ్ ప్రతిభ చాటినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శశికళ, వ్యాయామ అధ్యపకుడు శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. వారు మాట్లాడుతూ గత నెల 5 నుంచి 30వ తేదీ వరకు మహారాష్ట్రలోని నాసిక్‌లో జరిగిన కబడ్డీ పోటీల్లో రాష్ట్ర పాల్గొని ప్రతిభను కనబరిచి తృతీయ స్థానంలో నిలిచాడన్నారు. ప్రిన్సిపాల్ శశికళ, అధ్యాపకులు అభినందించారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ నిధులతో అభివృద్ధి పనులు



ఉయ్యాలవాడ బీసీ కాలనీలో కాలువ నిర్మిస్తున్న దృశ్యం

ఉయ్యాలవాడ : మండల కేంద్రమైన ఉయ్యాలవాడ బీసీ కాలనీలో ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన మురుగు నీటి సమస్యకు ఎంపీపీ చొరవతో పరిష్కారం లభించింది. వర్షం వస్తే నీరు బయటకు వెళ్లేందుకు వీలు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, దోమల వ్యాప్తితో అనారోగ్యం పాలవుతున్నామని కాలనీ వాసులు ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యపై స్పందించిన ఆమె ఎంపీపీ నిధుల నుంచి కాలువ నిర్మాణం, 4వ అంగన్‌వాడీ కేంద్రంలో దెబ్బతిన్న బండపరుపు నిర్మాణం కోసం రూ. 4.50 లక్షలు నిధులు కేటాయించారు. ఈ మేరకు మంగళవారం పనులను ప్రారంభించినట్లు ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు తెలిపారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ



1వ వార్డులో భూమి పూజ చేస్తున్న చైర్‌పర్సన్ మాబున్నీసా

నంద్యాల(సిటీ): పట్టణంలో ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ షేక్‌మాబున్నీసా అన్నారు. మంగళవారం పలు ప్రాంతాలలో అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం సందర్భంగా గుర్తించిన సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులను 1వ వార్డులో రూ.20లక్షలతో వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ మునయ్య, వార్డు కౌన్సిలర్ నాగార్జున (టీడీపీ) ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు. అదేవిధంగా 2వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వంలో గుర్తించిన సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి వార్డు కౌన్సిలర్ సాదిక్, కో ఆప్షన్ సభ్యులు సలాముల్లా, ఎంఈ రమణమూర్తి, డీఈఈ మధుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన



విద్యార్థులకు కరపత్రాలు అందజేస్తున్న అటవీ శాఖ అధికారులు

చాగలమర్రి: వన్యప్రాణులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డి.వనిపెంట సెక్షన్ అధికారి పెద్దన్న అన్నారు. ఈ నెల 2 నుంచి 8వ తేదీ వరకు వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని నగ్లపాడు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వన్యప్రాణి చట్టాలను వివరించారు. అడవిలో నీరు లేక పోవడం వల్ల కృష్ణ జింకలు పంట పొలాల్లో సంచరిస్తూంటాయని, వాటిని వేటాడితే కఠిన శిక్ష తప్పదన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లలితకుమారి, ఉపాధ్యాయుడు పి.ఎస్.దావూద్, ఎఫ్‌బీఓ నాగేష్ పాల్గొన్నారు.

ఉచిత శిక్షణా తరగతులు

శిరివెళ్ల: యర్రగుంట్ల డిగ్రీ కళాశాలలో ఈ నెల 12 నుంచి నైపుణ్యాభివృద్ధి సంస్థ తరుపున ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి మంగళవారం తెలిపారు. అకౌంట్ ఎగ్జిక్టివ్ (ట్యాలీ), ఫైథాన్‌లలో శిక్షణా తరగతులుంటాయన్నారు. ఇంటర్మీడియెట్, డిగ్రీ, బీటెక్ చదివిన వారు అర్హులన్నారు. 3 నెలల శిక్షణ అనంతరం సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు.

అందరికీ ఆరోగ్యమే మా నినాదం

- ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా
- నంద్యాల పట్టణంలో జగనన్న ఆరోగ్య సురక్ష



నంద్యాలలో వైద్య‌శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ,ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తదితరులు,



రక్త పరీక్ష చేయించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ షేక్‌మాబున్నీసా

నంద్యాల టౌన్/ నంద్యాల(సిటీ): అందరికీ ఆరోగ్యమే అదే మా నినాదమని ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని మూలసాగరం అర్బన్ హెల్త్ సెంటర్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీతో పాటు ఎమ్మెల్యే శిల్పారవి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, ముస్లిం మైనార్టీ ప్రభుత్వ గౌరవ సలహాదారు హబీబుల్లా ప్రారంభించారు. వైద్యశిబిరంలో ముగ్గురు ఎండీ జనరల్ ఫిజీషియన్లు, ఒక కార్డియాలజిస్టు, ఒక గైనకాలజిస్టు, ఒక ఆర్థోపెడిషయన్, ఒక ఆప్తాల్మా వైద్యుడు, ఒక ఇఎన్‌టీ వైద్యులతో పాటు ముగ్గురు అర్బన్ హెల్త్ సెంటర్ల వైద్యులు ప్రజలకు సేవలను అందించారు. ఇందులో ప్రైవేటు ఆసుపత్రులకు చెందిన వైద్యులు రావడం హర్షణీయం. ఎంపీ పోచా, ఎమ్మెల్యే శిల్పా రవిలు ప్రజలకు వైద్య సేవలు అందుతున్న తీరును పరిశీలించి నేరుగా ప్రజలతో మాట్లాడి తెలుసుకున్నారు. వైద్య పరీక్షల పర్యవేక్షణ తప్పనిసరిగా చేయాలని మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డికి, ఎంహెచ్‌ఓ డాక్టర్ అంకిరెడ్డిలను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ షేక్‌మాబున్నీసా, రాష్ట్ర దృశ్య కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంశావలి, కౌన్సిలర్లు పోలూరు లక్ష్మీదేవి, షేకిరెడ్డి అనురాధ, ఎద్దు మనోరంజని తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఆరోగ్య భరోసా

గోస్పాడు: పేద ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్షతో భరోసా కల్పిస్తున్నట్లు సర్పంచ్ కోటేశ్వరరెడ్డి, ఎంపీడీఓ భాస్కర్ అన్నారు. మండలంలోని ఎం.కృష్ణాపురం గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. శిబిరంలో డాక్టర్లు చిన్న పిల్లల వ్యాధి నిపుణులు డాక్టర్ మాధవి, గైనకాలజీ నిపుణులు డాక్టర్ శివాణి, ఫిజీషియన్ డాక్టర్లు నాగసాయి, గోపాల్ 378 మందికి వైద్య సేవలు అందించారు.

వైద్య శిబిరం విజయవంతం

ఆళ్లగడ్డ : ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబం సంపూర్ణ ఆరోగ్యం కోసం అమలు చేస్తున్న 'జగనన్న ఆరోగ్య సురక్ష ' కార్యక్రమంలో భాగంగా మంగళవారం జి.జమ్ములదిన్నెలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం విజయవంతం అయింది. శిబిరంలో 451 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.



జి.జమ్ములదిన్నెలో మందులు అందజేస్తున్న దృశ్యం

ప్రజల కోసం పాటుపడే సీఎం

చాగలమర్రి: ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం తాపత్రేయ పడే సీఎంను గత 30 ఏళ్లుగా చూడలేదని చాగలమర్రి జెడ్పీటీసీ జి.లక్ష్మీదేవి, ఎంపీపీ వీరభద్రుడు, జేసీఎస్ జిల్లా అధ్యక్షుడు షేక్.బాబులాల్ అన్నారు. మండలంలోని మల్లెవేముల గ్రామంలో ఎంపీడీఓ మహబూబ్‌దౌలా అధ్యక్షతన ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో స్పెషలిస్టు వైద్యులు 230 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. 26 మందిని ఆళ్లగడ్డ, నంద్యాల, వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు పట్టణాలలోని కార్పొరేటు ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు చికిత్స నిమిత్తం రెఫర్ చేసినట్లు డా.ఇమ్రాన్ తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి, నాయకులు జగదీశ్వరరెడ్డి, సర్పంచ్ ఈదుల సరోజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన

ఉయ్యాలవాడ : మండలంలోని అల్లూరు గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. శిబిరంలో ఆర్థోపెడిక్ వైద్యులు క్రాంతి కుమార్, జనరల్ సర్జన్ నీలాప్రసాద్, వైద్యాధికారులు నాగేంద్ర, రాబర్ట్ కెనడీ, వెంకటసుబ్బయ్యల 488 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్ రెడ్డి,నాయకులు ఆరికట్ల శివరామక్రిష్టారెడ్డి, కూలూరు రామక్రిష్టారెడ్డి కంటి అద్దాలు పంపిణీ చేశారు.

● జగనన్న ఆరోగ్య సురక్ష అందరికి రక్ష

రుద్రవరం: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలందరికి రక్ష అని జెడ్పీటీసీ మాధవి అన్నారు. మండల పరిధిలోని నర్సాపురం ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. తహసీల్దారు రవీంద్ర ప్రసాదు, ఎంపీడీఓ మధుసూధన రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు ప్రసాద రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. శిబిరంలో 542 మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో రుద్రవరం పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రసాదు, నర్సాపురం పీహెచ్‌సీ వైద్యులు బాబు, జయలక్ష్మి పాల్గొన్నారు.



నర్సాపురంలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ మాధవి

● నాణ్యమైన వైద్యసేవలు

నంద్యాల(అర్బన్): జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలతో పల్లె ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని ఎంపీడీఓ సుగుణశ్రీ అన్నారు. మండలంలోని పాండురంగాపురం గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని స్థానిక సచివాలయ సమీపంలో ప్రారంభించారు. శిబిరంలో 636మందికి వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శెట్టిప్రభాకర్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఈఓఆర్‌డీ మహిధర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ డోలావతమ్మ తదితరులు పాల్గొన్నారు.



పాండురంగాపురంలో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ షహలాం

405 మందికి వైద్య పరీక్షలు

శిరివెళ్ల: యర్రగుంట్లలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం జరిగింది. డాక్టర్లు 405 మందికి వివిధ పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. 18 మందికి కంటి పరీక్షలు చేసి అద్దాలను పంపిణీ చేశారు. జిల్లా నోడల్ అధికారి జగదీశ్వరరెడ్డి శిబిరాన్ని తనిఖీ చేశారు. ఎంపీపీ నాయక్ వసీం, జెడ్పీ వైస్ చైర్మన్ దిల్షాద్‌బేగం, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నరహరి, సర్పంచు సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా కంటి అద్దాలు ఇచ్చారు



ఈ మధ్య కాలంలో కను చూపు మందగించినట్లు అవుతోంది. అయితే గత వారం రోజుల క్రితం మా ఇంటి వద్దకు వలంటీర్‌తో పాటు వైద్య సిబ్బంది వచ్చి నా సమస్యను గుర్తించి వైద్యశిబిరానికి రావాలని టోకెన్ ఇచ్చారు. శిబిరంలో నా కళ్లు పరిశీలించి మందులు, కళ్లద్దాలు ఉచితంగా ఇచ్చారు. మాలాంటి పేదోళ్లకు ఇలా సేవలు చేయడం చాలా బాగుంది.

– విజయలక్ష్మి 28వ వార్డు నంద్యాల

నెలకు సరిపడా మందులు ఇచ్చారు



వయసు పైబడటంతో గ్యాస్ ట్రబులు, కీళ్ల నొప్పులు ఎక్కువయ్యాయి. ప్రైవేటు ఆసుపత్రికి పోయేంత స్తోమత లేక పోవడంతో ఎన్నిసార్లు చిన్నచిన్న ఆసుపత్రికి పోయినా అప్పటికప్పుడే తగ్గేటట్లు మాత్రలు, సూదులు వేసేవారు. ఇప్పుడు వచ్చి పరీక్ష చేయించుకుంటే పెద్దాసుపత్రికి తీసుకుపోయి ఫ్రీగా వైద్యం చేయిస్తామన్నారు. ప్రస్తుతానికి నెలకు సరిపడా మందులు ఫ్రీగా ఇచ్చారు.

– హుస్సేనమ్మ, జి.జమ్ములదిన్నె

చాలా ఆనందంగా ఉంది



సుమారు 15 సంవత్సరాల నుంచి తలలో నడుముల నొప్పులతో కూర్చొలేక, పడుకోలేక పోతున్నా. ఎన్ని ఆసుపత్రులకు తిరిగినా నొప్పి తగ్గలేదు. ఇప్పుడు ఇక్కడికి వచ్చి స్పెషలిస్ట్ డాక్టర్ పరీక్షించి ఉచితంగా పరీక్షలు చేయించుకునేందుకు కర్నూలు వైద్యశాలకు రాసి ఇచ్చారు. రిపోర్ట్ వచ్చిన తరువాత అవసరమైన ట్రీట్ మెంట్ మొత్తం ఫ్రీగా చేస్తామన్నారు. చాలా సంతోషంగా ఉంది.

– చెంచమ్మ, జి.జమ్ములదిన్నె



యర్రగుంట్లలో ఈసీజీ పరీక్ష చేస్తున్న దృశ్యం



ఎం.కృష్ణాపురంలో కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ కోటేశ్వరరెడ్డి



అల్లూరు వైద్య శిబిరంలో మందులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ



జి.జమ్ములదిన్నెలో రోగులకు కేషీట్ ఇస్తున్న దృశ్యం



మల్లెవేములలో కంటి పరీక్ష చేయించుకుంటున్న ఎంపీపీ వీరభద్రుడు

పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందిస్తున్నాం

నంద్యాల: రాజకీయ పార్టీల ప్రతినిధులు సూచించిన అనర్హుల వివరాలను పరిగణనలోకి తీసుకొని బూత్ స్థాయి అధికారులతో ఇంటింటి విచారణ చేపట్టి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ చీఫ్ ఎలక్టొరల్ ఆఫీసర్ ముఖేశ్‌కుమార్ మీనాకు తెలిపారు. మంగళవారం ఎలక్షన్ కమిషన్ కార్యాలయం నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నంద్యాల నుంచి కలెక్టర్‌తో పాటు జేసీ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డీఆర్‌ఓ పుల్లయ్య, నియోజకవర్గాల ఈఆర్‌ఓలు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు సూచించిన 11,113 డూప్లికేట్, షిఫ్టెడ్, డెడ్ ఓటర్లకు గాను 4,376 ఓటర్లు పెండింగ్లో ఉన్నాయని, ఫ్రీజింగ్ తొలగించిన వెంటనే మిగిలినవి పూర్తి చేస్తామని వివరించారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అధికారులు

పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

నంద్యాల(సిటీ): పేదలు ఆర్థిక అభివృద్ధే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. మంగళవారం 150వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 26వ వార్డు దేవనగర్‌లో వార్డు కౌన్సిలర్ మేస చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ దిలీప్‌లతో కలిసి పర్యటించారు. ఎమ్మెల్యేకు వార్డులోని ప్రజలు నాయకులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికీ రూ.లక్ష నుంచి రూ.6లక్షల వరకు ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని అందిస్తుందన్నారు. సీఎం జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు అత్యంత పారదర్శకంగా అందుతున్నందుకే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ షేక్ మాబున్నీసా, రాష్ట్ర దృశ్య కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, పట్టణ రెండవ క్లస్టర్ ఇన్‌చార్జ్ జాకీర్ హుస్సేన్, వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జ్, ప్రభాకర్, రవికుమార్, దేవనగర్ బాషా, కారు రవికుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



మహిళకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శిల్పారవి

5 నుంచి 'జగనన్న ఆరోగ్య సురక్ష'

దొర్నిపాడు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు మండలంలో ఈ నెల 5వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని ఎంపీడీఓ సుబ్బారెడ్డి మంగళవారం తెలిపారు. 5న క్రిష్టిపాడు, 10న బుర్రారెడ్డిపలె, 11న డబ్ల్యూ.గోవిందిన్నె, 12న దొర్నిపాడు, 13న చాకరాజువేముల, 17న కొండాపురం, 19వ తేదీ గుండుపాపల గ్రామ సచివాలయాల పరిధిలో శిబిరాలు నిర్వహిస్తామన్నారు.

9న జిల్లా స్థాయి ఎంపిక పోటీలు

నంద్యాల(న్యూటౌన్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల క్రీడా సమాఖ్య స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లా పరిధిలోని పాఠశాలలకు చెందిన అండర్–17, 14 బాల బాలికల కబడ్డీ, యోగా, బేస్ బాల్ జట్ల ఎంపిక పోటీలు ఈనెల 9న ఎస్పీజీ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ సెక్రటరీ లక్ష్మయ్య, శివకుమార్ మంగళవారం తెలిపారు. ఉమ్మడి జిల్లాల పరిధిలోని పీఈటీలు, పీడీలు నియోజకవర్గంలో ఎంపికైన కబడ్డీ, యోగా, బేస్ బాల్ క్రీడాకారులను జిల్లా స్థాయి ఎంపిక పోటీలకు ఆన్‌లైన్ ఎంట్రీ చేసుకొని, మ్యాన్‌వల్ ఎంట్రీ ఫారంతో క్రీడల్లో పాల్గొనాలన్నారు.

7న బాలబాలికలకు త్రోబాల్, టేబుల్ టెన్నిస్, చెస్ ఎంపిక పోటీలు..

ఉమ్మడి జిల్లాల పరిధిలోని అన్ని పాఠశాలలో అండర్–17, అండర్–14 బాలబాలికలు త్రోబాల్, టేబుల్‌టెన్నిస్, చెస్ ఎంపిక పోటీలు నంద్యాల పట్టణంలోని కేఎస్‌ఎం మున్సిపల్ హైస్కూల్ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ సెక్రటరీలు లక్ష్మయ్య, శివకుమార్ మంగళవారం తెలిపారు. ఉమ్మడి జిల్లాల పరిధిలోని నియోజకవర్గం స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయి ఎంపికలో పాల్గొనాలన్నారు. సమావేశంలో ఏపీపీఈటీ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్, సెక్రట రీ రవికుమార్, స్వామన్నయాదవ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం

నంద్యాల(న్యూటౌన్): నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డిని మంగళవారం నంద్యాల స్కూల్ గేమ్ ఫెడరేషన్ సెక్రటరీ శివకుమార్, ఏపీ పీఈటీల సంఘం కార్యదర్శి రవికుమార్, నాగేషులు సన్మానించారు. వారు మాట్లాడుతూ నంద్యాలకు రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌ను తీసుకొచ్చి మన రాష్ట్ర టీమ్‌ను జాతీయ స్థాయిలో క్రీడల్లో పాల్గొనేలా తయారు చేస్తామన్నారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ క్రీడలకు రావాలని ఎమ్మెల్యేను ఆహ్వానించారు. కార్యక్రమంలో సోమన్న యాదవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి ఫర్నిచర్ వితరణ

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని మెయిన్ బజార్‌లో వెలసిన గ్రంథాలయానికి మంగళవారం నంద్యాల రోటరీ క్లబ్ సభ్యులు కుర్చీలు, ర్యాకులు, పుస్తకాలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధ్యక్షుడు దండె దస్తగిరి మాట్లాడుతూ అత్యంత పురాతనమైన గ్రంథాలయాన్ని అభివృద్ధికి దాతల సహకారంతో అధునాతన ఫర్నిచర్, పుస్తకాలను అందజేయడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రోటరీ సభ్యులు రామలింగారెడ్డి, బాలకృష్ణ, సుధాప్రసాదరెడ్డి, సన్నల సాయిరాంరెడ్డి, విజయశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోలుకోలేక వ్యక్తి మృతి

శిరివెళ్ల: బైకు ప్రమాదంలో గాయపడి కర్నూలు వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఖాదరబాదరకు చెందిన కమతం వీరనారాయణ (36) కోలుకోలేక మంగవారం మృతి చెందాడని ఎస్‌ఐ సురేష్ తెలిపారు. వ్యక్తి గత పనుల నిమిత్తం వీరనారాయణ గత నెల 30న స్వగ్రామం నుంచి సొంత పనిమీద మోటర్ సైకిల్‌పై వస్తుండగా అదుపు తప్పి కింద పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేకపోయాడు. మృతుడి అన్న వీరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతునికి ఇద్దరు కుమారులున్నారు.


వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలి

నంద్యాల(న్యూటౌన్): మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని కోరుతూ మంగళవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గాంధీచౌక్‌లో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. తోటమద్దులు, బాలవెంకట్, లక్ష్మణ్, గౌస్‌లు మాట్లాడుతూ.. ఢిల్లీలో రైతాంగం చేపట్టిన ఉద్యమానికి మద్దతుగా లఖీంపూర్‌లో రైతులు నిరసన చేస్తుంటే కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కుమారుడు వారిపైకి కారును తీసుకెళ్లి ఏడుగురి మృతికి కారణమయ్యాడన్నారు.

ఏఐటీయూసీ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో..

నంద్యాల పట్టణంలోని శ్రీనివాససెంటర్‌లో ఏపీ రైతు సంఘం, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రఘురామ్మూర్తి, బాలకృష్ణ మాట్లాడుతూ అక్టోబర్ 3న బ్లాక్ డేగా పాటించాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రైతు సంఘం నాయకులు సుబ్బరాయుడు, సంజీవ్, ప్రతాప్, వెంగళరావు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మెలగాలి



బండిఆత్మకూరు స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ రఘువీర్‌రెడ్డి

మహానంది: పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల పోలీసులు మర్యాదపూర్వకంగా మెలగాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి సూచించారు. బండిఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీఐ రవీంద్ర, ఎస్‌ఐ మల్లికార్జునలతో కలిసి వివిధ రికార్డులను పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ అనుమానాస్పద మృతి, హత్య, లైంగిక, వరకట్న వేధింపులు లాంటి కేసుల దర్యాప్తులో అలసత్వం లేకుండా వేగవంతంగా చేయాలన్నారు.

అభివృద్ధి టీడీపీ నాయకులకు కనిపించడంలేదా?

- బొగ్గులైన్ వాసులకు పట్టాలిచ్చాకే ఆక్రమణల తొలగింపు
- 267 మందికి జేసీ రాహుల్ కుమార్‌రెడ్డి పట్టాలిచ్చారు
- నంద్యాల అభివృద్ధి పై చర్చకు టీడీపీ నాయకులకు సవాల్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా రవి

నంద్యాల(సిటీ) : జిల్లా అయ్యాక నంద్యాల రూపురేఖలు మారిపోయాయని, విశాలమైన రహదారులు, పార్కులు, రోడ్లు, మెడికల్ కళాశాల ఇలా అన్ని రంగాలలో దూసుకుపోతుంటే టీడీపీ డ్రామ నాయకులకు మాత్రం అభివృద్ధి కనిపించడం లేదని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని చైర్‌పర్సన్ ఛాంబర్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పట్టణం అన్ని రంగాలలో ముందుకు వెల్తుంటే టీడీపీ నాయకులు మాత్రం ఏమీ లేదన్నట్లుగా దుష్ప్రచారాలు చేయడం పరిపాటిగా మారిందన్నారు. పట్టణంలోని బొమ్మలసత్రం నుంచి నూనెపల్లె వరకు రహదారి విస్తరణ పనుల కోసం బొగ్గులైన్ ప్రాంతంలో ఉన్న రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారని చెప్పారు. అక్కడి వారికి కరోనా సమయంలో నోటీసులు జారీ చేశారని, అయితే వారికి పునరావాస కల్పన తర్వాత అక్కడ ఉన్న ఆక్రమణలను తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇందుకు జగనన్న లేఅవుట్‌లో 267 మంది బాధితులకు జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి ఇదివరకే పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అయితే రాజకీయంగా లబ్ధి పొందేందుకు టీడీపీ నాయకులు విమర్శలు చేస్తూ కోర్టులో ఉన్న స్థలాలను పంచారంటూ దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. పేదల అభివృద్ధి టీడీపీ నాయకులకు నచ్చడం లేదా అని సూటిగా ప్రశ్నించారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని నంద్యాల ఉప ఎన్నికల సమయంలో ఎటువంటి నష్ట పరిహారం ఇవ్వకుండా రోడ్డు వెడల్పు పనులు చేపట్టి ఎన్నికల మైలేజీకి ఆ కార్యక్రమాన్ని ఉపయోగించుకోలేదా అన్నారు.

ప్రజలను మభ్యపెట్టే విధంగా రాతలు..

ఓ పచ్చ పత్రికలో ఏకంగా 500 మంది నష్టపోయారని రాసుకొచ్చారని ఎమ్మెల్యే అన్నారు. అంతే కాకుండా మెడికల్ కళాశాల పై ప్రజలలో ఆందళన కలిగించే వార్తలను ప్రచురించిందన్నారు. ఈ సంవత్సరం 150 సీట్లతో మెడికల్ కళాశాల ప్రారంభించామని స్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు రాతలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీలో హయాంలో నంద్యాలలో జరిగిన అభివృద్ధి పై చర్చకు నేను సిద్ధంగా ఉన్నాని, టీడీపీ హయాంలో ఏం చేశారో చెప్పడానికి మీలో (టీడీపీ) ఎవరు ముందుకు వస్తారని సవాల్ విసిరారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ షేక్‌మాబున్నీసా, వైస్‌చైర్మన్లు పాంశావలి, గంగిశెట్టి శ్రీధర్, రాష్ట్ర దృశ్య కళల చైర్మన్ సునీత అమృతరాజ్ పాల్గొన్నారు.

అన్నదానం

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని ఉషామనోవికాస్ మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు సీనియర్ న్యాయవాది బాచిరెడ్డి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2019 సంవత్సరంలో రాజమండ్రి బోటు విహార యాత్రలో మృతి చెందిన మహేశ్వరరెడ్డి, కోడలు స్వాతిరెడ్డి, మనవడు విఖ్యాత్‌రెడ్డి, హాసిక రెడ్డి వారి జ్ఞాపకార్థం అనాథ పిల్లలకు, వికలాంగుల పిల్లలకు పోషకాహార పదార్థాలను, కాస్మోటిక్ పరికరాలు అందజేశామన్నారు. కార్యక్రమంలో ఓబులరెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు ఆళ్లగడ్డ
E.P.NO.59/2020 IN O.P.NO.520/2002
ఎం.రామచంద్రారెడ్డి, వయసు 62 సం॥, తండ్రి లక్ష్మీరెడ్డి రెడ్డిపల్లె గ్రామము, సంజామల మండలం, కర్నూలు జిల్లా. ప్రస్తుతం నంద్యాల జిల్లా ...డిక్రీ హోల్డరు
V/s
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (L.A.O) S.R.B.C బనగానపల్లె ప్రస్తుతం నంద్యాల. ..తీర్పు రుణగ్రస్తుడు
వేలం ప్రకటన
ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా డిక్రీ హోల్డరుకు, తీర్పు రుణగ్రస్తుడి నుండి డిక్రీ ప్రకారం తనకు రావలసిన భూమి నష్టపరిహారం మొత్తంను రాబట్టుకొనుటకు పై కోర్టులో షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని వేలంనకు తెచ్చి ఉన్నాడు. పై కోర్టు వారి ఎదుట 30-10-2023న ఉదయం 10-30 గంటల నుండి పబ్లిక్ వేలం జరపబడును. పై వేలంలో పాల్గొనుటకు ఇష్టమున్న వారు సదరు వేలంలో పాల్గొనవచ్చును. కోర్టువారి షరతులకు లోబడి వేలం వేయబడును.
షెడ్యూల్ : గతంలో కర్నూలు జిల్లా, ప్రస్తుతం నంద్యాల జిల్లా, ఆళ్లగడ్డ మండలం, ఆళ్లగడ్డ సబ్ రిజిస్ట్రార్ పరిధిలోని ఆళ్లగడ్డ గ్రామంలో గల గవర్నమెంటువారి బయలు స్థలము.సర్వే నంబరు 208/2
కొలతలు : తూర్పు–పడమర: 100 అడుగులు, ఉత్తరం–దక్షిణం : 75 అడుగులు, (7500 చదరపు అడుగులు)
చెక్కుబంది : తూర్పు : గంగమ్మ గుడికి పోవు సిమెంటు రోడ్డు. పడమర : ఇదే సర్వే నంబర్లో మిగిలివున్న తహశీల్దార్ ఆఫీసుకు తూర్పు–ఉత్తర దిశలలోనున్న గవర్నమెంటు వారి బయలు స్థలము. ఉత్తరం: గంగమ్మ గుడికి పోవు సిమెంటు రోడ్డు నుండి బొరుగుల బట్టీలకు పోవు సిమెంటు రోడ్డు. దక్షిణం: ఇదే సర్వే నంబర్లో మిగిలివున్న తహశీల్దార్ ఆఫీసుకు ఎదురుగా ఉన్న గవర్నమెంటువారి బయలు స్థలము.
D.Hr: మదింపు విలువ రూ.10,00,000/-
అమీనా విలువ : రూ.16,00,000/-
(కోర్టు వారు ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేదీ : 30-10-2023
కె.బాల వెంకటరెడ్డి, డిక్రీహోల్డరు పరం న్యాయవాది
నంద్యాల జిల్లా. సెల్ : 94412 92939